# ప్రెస్ నోట్ (02-01-2017)

## పోలీసుల గౌరవాన్ని కాపాడాలి : తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డి

- ప్రజలే మనకు అంతిమ బాసులు
- రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం అమల్లో ఉంది.
- ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం
- సైబరాబాద్, రాచకొండ సిపిలకు డిజిపి అభినందన

పోలీసుల గౌరవాన్ని కాపాడాలని తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డి రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ను ఆయన మంగళవారం  సందర్శించారు. అనంతరం సైబరాబాద్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు, రెండు కమిషనరేట్లకు చెందిన పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే అభిప్రాయం ఉండేదని.. అయితే ప్రభుత్వ విధానాలు, పోలీసుల పనితీరుతో ఆ అభిప్రాయం పోయిందన్నారు. తాను డిజిపి గా నియమితులయ్యాక రాష్ట్రంలోని పలు కమిషనరేట్లను సందర్శిస్తున్నానని.. అందులో భాగంగానే సైబరాబాద్ కమిషనరేట్ ని సందర్శించానని అన్నారు. ముందుగా అందరికీ స్వాగతం పలికారు.

- దేశంలోనే తెలంగాణ పోలీసులు నంబర్ 1 గా ఉన్నారని ప్రశంసించారు. దీన్ని అలానే కొనసాగించాలని కోరారు.

– తెలంగాణ ప్రభుత్వం పోలీసులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తదనుగుణంగా పోలీసుల పనితీరును మెరుగు పర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

– రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం నడుస్తోందన్నారు.

– పోలీసులు ప్రజలతో మర్యాదగా మెలగాలన్నారు. ప్రజలకు పోలీసుల పట్ల గౌరవ భావాన్ని పెంచాలని కోరారు.

– ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. ప్రభుత్వం ఏర్పాటు చేసీనా చట్టం ద్వారా పోలీసులను నియమిస్తారు. అంటే ప్రజలే పోలీసులను ఎన్నుకున్నారు. మనం పబ్లిక్ సర్వెంట్ లము మాత్రమే అన్నారు.

– ప్రజలు కట్టే పన్నులతోనే ప్రభుత్వం మనకు జీతాలు ఇస్తుందన్నారు. కాబట్టి ప్రజా రక్షణే మనకు ప్రథమ ప్రాధాన్యం కావాలన్నారు. ప్రజలే మనకు అంతిమ బాసులు అన్నారు.

– ప్రజలు పోలీస్ స్టేషన్లకు రావాలంటే భయపడొద్దన్నారు. పోలీసులను స్నేహితుల్లా భావించాలన్నారు.

– ప్రజల అంచనాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. పబ్లిక్ కి ఉత్తమ సేవలు అందించాలన్నారు.

– పోలిసింగ్ లో ప్రజలను భాగస్వామ్యులను చేయాలన్నారు. (సిటిజెన్ పోలీస్).

- హైదరబాద్ నగరం తెలంగాణ కు గుండె కాయ వంటిది. సైబరాబాద్ ఐటి ఇండస్ట్రీలకు ఆయువు పట్టు. కావున నగరంలో శాంతి భద్రతలకు ప్రాధనయం ఇవ్వాలన్నారు.
- శాంతి భద్రతలు ఉన్న చోటనే పెట్టుబడులకు ఆస్కారం ఉంటుందన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉంటాయన్నారు.
- పోలీసులు తమ విధుల పట్ల స్పష్టత ఉండాలన్నారు.
- సమష్టి కృషి (టీం వర్క్) తో ముందుకు వెళ్లాలన్నారు.
- పని విభజన కోసం మూడు కమిషనరేట్లు ఉన్నప్పటికీ. మూడు కమిషనరేట్లలో ఒకే విధమైన సేవలు, విధానాలు, ఒకే రకమైన పద్ధతులు ఉండాలన్నారు.
- ట్రై కమిషనరేట్ (సైబరాబాద్, రాచకొండ, హైదరబాద్) లలో ఒకే విధమైన పోలీసింగ్ ఉండాలన్నారు. (వన్ సిటీ వన్ రూల్ అండ్ లా). ఒకే సిటీ ఒకే రకమైన చట్టం ఉండాలి అన్నారు.
- లోకల్ పోలీసులు ఛేదించలేనివి టాస్క్ ఫోర్స్ పోలీసులు ఛేదించాలన్నారు. అంతే కానీ అన్నిటికీ టాస్క్ ఫోర్స్ ని వాడడం సరికాదన్నారు.
- పోలీసులు వ్యవస్థీకృత నేరాల (ఆర్గనైజ్డ్ క్రైమ్స్) నివారణపై దృష్టి సారించాలన్నారు.
- కేసుల విషయంలో ఎస్ఓపి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీడ్యూర్) ను అమలు చేయాలన్నారు.
- తెలంగాణ లోని అన్ని పోలీస్ స్టేషన్ లలో ఒకే రకమైన సేవలు (సర్వీసెస్) ఉండాలి అన్నారు.

- ఎట్టి పరిస్థితుల్లో ప్రజలను కించపర్చడం, అవమానించడం చేయొద్దన్నారు.
- నగరంలో ఎక్కువగా ఇతర ప్రాంతాలకు చెందిన వారు నగరంలో నేరాలు చేసి వెళ్తుంతారు. వారిని పట్టుకోవడం పోలీసులకు సవాలుగా మారిందన్నారు. అయితే కర్డెన్ సెర్చ్ సత్ఫలితాలను ఇస్తుందన్నారు. అందుకీ వీటికి ఆదరణ పెరిగిందన్నారు. ఇటీవలి కాలంలో ప్రజలు తమ తమ ప్రాంతాల్లో కర్డెన్ సెర్చ్ లు చేయమని కోరుతున్నారన్నారు. ఇది మంచి పరిణామం అన్నారు.
- ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం అన్నారు.
- హైదరబాద్ లో గత మూడేళ్లలో 40 శాతం హత్యలు తగ్గాయన్నారు.
- 2018లో టెక్నికల్ పోలిసింగ్ వైపు దృష్టి సారించిన రాష్ట్ర పోలీసుల లక్ష్యాన్ని పూర్తిస్తాయి లో అమలు చేయడానికి టిఎస్ యాప్ ను అభివృద్ధి చేశారన్నారు.
- సేఫ్టీ & సెక్యూరిటి, అత్యవసరంగా స్పందించటం, నేరాలు నిరోధించడం, ట్రాఫిక్, అవసరమైన సమచారం సేకరించడం, నేరాల విచారణ తదితర పనులు పోలీస్ వీధుల్లో ముఖ్యమైనవన్నారు.
- సైబరాబాద్ సిపి సందీప్ శాండిల్యా, రాచకొండ సిపి మహేశ్ భగవత్ పనితీరును ప్రశంసించారు.
- పోలిసింగ్ లో ప్రజలను భాగస్వామ్యం చేయించాలి.
- 2018 సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ టెక్నాలజీ, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీస్ గా ప్రకటించారు.

- నేను సైతం ప్రాజెక్ట్ లో భాగంగా నగరం లో 10 లక్షల కెమేరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు.
- పోలీసులు టెక్నాలజీని విరివిగా వినియోగించుకోవాలన్నారు.
- టిఎస్ కొప్స్ యాప్ లో నేరగాళ్ల ఫోటోలను నిక్షిప్తం చేస్తామన్నారు.
- ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాలను జియో త్యాగింగ్ చేశామన్నారు.
- పోలీసులు నాలుగు విషాయాలను గుర్తుంచుకోవాలన్నారు. 1) టెక్నాలజీ ఇనీషియేటివ్స్ 2) పని పద్దతులు (వర్క్ ఇనీషియేటివ్స్) 3) కాంపిటీటరీ ఇనీషియేటివ్స్ 4) లీడర్షిప్ క్వాలిటీస్ (నాయకత్వ లక్షణాలు) అలవార్చుకోవాలన్నారు.
- టిఐపి (టెస్ట్ ఇదేంటిఫికేషన్ పరేడ్)ను మరువద్దన్నారు.
- 14000 మంది కొత్త కనిస్టేబుళ్ల నియామకానికి ప్రభుత్వానికి ఉత్తర్వులు పంపామన్నారు.
- ముందుగా సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ లలో 100 శాతం భర్తీ చేస్తామన్నారు. మిగితా వాటిల్లో 50 శాతం భర్తీ చేస్తామన్నారు.
- ప్రభుత్వం పోలీసులకు జీతాలు, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. స్టేషన్ ఖర్చులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికకే అవసరమైన నిధులను సమాకూరుస్తుందన్నారు. పోలీసులు ప్రజల నుంచి టిప్స్, లంచాలు ఆశించవద్దని పోలీసులకు సూచించారు.
- స్టేషన్ కి వచ్చిన వారిని స్నేహపూరిత వాతావరణంలో కూర్చో బెట్టి వారి కంప్లైంట్ లను స్వీకరించాలన్నారు.

– చివరగా అందరికీ నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు డిజిపి పోలీసులకు చెప్పిన కొన్ని కోట్స్ ..

– గ్రేట్ పీపుల్ డోంట్ దూ డిఫరెంట్ థింగ్స్.. దే డూ థింగ్స్ డిఫరెంట్లీ.

– వాటేవర్ ఈజ్ నాట్ మానిటర్డ్ ఈజ్ నెవర్ డన్.

సైబరాబాద్ సిపి సందీప్ శాండిల్యా మాట్లాడుతూ..

– సైబరాబాద్ లో ఏర్పాటు చేశినా ట్యాక్టికల్ వింగ్ సత్ఫలితాలు ఇస్తుందన్నారు.

– సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వీసెస్ కి ఇప్పటి వరకూ(6 నెలల్లో) 12000 ఫోన్ కాల్స్ వచ్చాయన్నారు. ఇందులో సైబరాబాద్ పోలీసుల సేవలపై 80 శాతం పాజిటివ్ ఫీడ్ బ్యాక్, 10 శాతం యావరేజ్, 10 శాతం నెగెటివ్ ఫీద్బ్యాక్ వచ్చిందన్నారు.

– విశ్వాస్ సెంటర్ బాడితుల్లో భరోసాను నింపిందన్నారు.

– 60 శాతం రోడ్డు ప్రమాదాలు, 43 శాతం హత్యలను తగ్గించాము అన్నారు.

– ప్రజల భద్రతకు అన్ని చర్యలను తీసుకుంతున్నాం అన్నారు.

– డ్రన్ అండ్ డ్రైవింగ్ చేశినా వారికి 97 కోట్ల జరిమానాలు విధించామన్నారు. ఇప్పటికీ 32 కోట్లు వసూలు చేశామని తెలిపారు.

– 'అదే రోజు' ఇనీషియేటివ్ తో నేరాలను సీడీ లో నిక్షిప్తం చేస్తాం అదే రోజు.

– అంతర్జాతీయ మూటా పేరు గ్యాంగ్ ని పట్టుకున్నాం. అనేక సంచలనాత్మక కేసులను ఛేదించాం.

– దేశంలో మొత్తం లో 729 మంది ప్రజలకు 1 ఒక పోలీసు ఉండగా సైబరాబాద్ లో 1400 మంది ప్రజలకు ఒక పోలీస్ ఉన్నాడు. అయినప్పటికీ ఎక్కువ పనితీరు కనబరుస్తున్నాం అన్నారు. సైబరాబాద్ లో పని చేస్తున్న సిబ్బంది నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు.

రాచకొండ సిపి మహేశ్ భగవత్ మాట్లాడుతూ..

– అంకురం, భూమిక వంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇచ్చాయి అన్నారు.

- బాల్య వివాహాలను అడ్డుకున్నాం.
- నయా సవేరా కార్యక్రమం తో డ్రగ్స్ బాధితులను ఆదుకుంటున్నం అన్నారు.
- హుక్కా నిర్వాహుకులపై 30 కేసులు నమోదు చేశాం.
- కుంజర్ గ్యాంగ్ ను అరెస్ట్ చేశామన్నారు.
- ప్రజాదర్బార్ కు మంచి ఆదరణ లభిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డి, సైబరాబాద్ సిపి సందీప్ శాండిల్యా, రాచకొండ సిపి మహేశ్ భగవత్, సైబరాబాద్ జాయింట్ సిపి షానవాజ్ ఖాసీం, రాచకొండ జాయింట్ సిపి తరుణ్ జోషి, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి ఏఆర్ శ్రీనివాస్, మాదాపూర్ డిసిపి విశ్వప్రసాద్, సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి జానకి శర్మిలా, బాలానగర్ డిసిపి సై శేఖర్, శంషాబాద్ డిసిపి పద్మజా, రాచకొండ కమిషనరేట్ డిసిపిలు, రెండు కమిషనరేట్లకు చెందిన ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.